AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
ఆదివారం 25, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 207 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

## బిఆర్ఎస్‌లో రేవంత్ కోవర్టులు



- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కేటీఆర్

వివరాలు 2లో

## బనకచర్లతో గోదావరి జలాలకు ఎసరు

- బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

వివరాలు 2లో



## వికసిత్ భారత్‌తో స్వర్ణాంధ్ర సాకారం

- వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు
- డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్, ఎఐ టెక్నాలజీలను వినియోగం
- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు

పేజీ 2

ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా ...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడిం చారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటు న్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు.




## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి



### కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

:హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రో ఫిట్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



## కలిసి పనిచేద్దాం


- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

పేజీ 2

## వికసిత్ భారత్ స్ఫూర్తితో తెలంగాణ ప్రగతి

ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

పేజీ 2




## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు
ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



వార్త 2లో

# బనకచర్లతో గోదావరి జలాలకు ఎసరు

### బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం

### దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి

### మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కలిసి పనిచేద్దాం

### మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి

### నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ

### సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు– నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ– తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ–వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు– అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు– పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ–సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు– చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్‌లో రేవంత్ కోవర్టులు

### పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు

### అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు

### కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు– వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు–ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు– స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన



మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# వికసిత్ భారత్‌తో స్వర్ణాంధ్ర సాకారం

### వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్ర సాధించే లక్ష్యం

### అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

### 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు

### డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్, ఎఐ టెక్నాలజీలను వినియోగం

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రజెంటేషన్‌తో వివరించిన సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఎపిని అభివృద్ధి పథంలో ముందు నిలిపేలా...2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్–2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్,ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అన్ని రాష్ట్రాల సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన గవర్నర్‌లు, సీఎంతో ప్రధాని మాట్లాడారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో వికసిత్ భారత్–2047, స్వర్ణాంధ్రపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజెంటేషన్‌లో ఏపీ సీఎం ప్రస్తావించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు చంద్రబాబు వివరించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్టు– ప్రజెంటేషన్‌లో వివరించారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో తెలిపారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం.. కర్నూలులో డ్రోన్ సిటీ– ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు చేసినట్టు ప్రజెంటేషన్‌లో సీఎం వివరించారు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు– సీఎం వెల్లడించారు. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని.. అర్బన్ రూరల్ సినర్జీ మోడల్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తన ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని సూచించారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు వెల్లువెత్తాయి.



# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

వచ్చే వానాకాలం నుండి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని నడిగూడెంకు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) కోరారు. శనివారం మండల పరిధిలోని చాకిరాల, రత్నవరం, తెల్లబెల్లి, ఎక్కలాసఖాన్ పేట, రామాపురం గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై రైతుచైతన్య కార్యక్రమం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎలాంటి రసాయన ఎరులు వాడకుండా మనకు అందుబాటులో కావాలిలభించే సహజసిద్ద పద్ధతులతో పంటలలో ఆశించే చీడ, పీడలను నివారించవచ్చుని



రైతులకు వివరించారు. అలాగే గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో నేలసారం పూర్తిగా దెబ్బతిన్నదని నేల సారం పెంపొందించాలంటే పశువుల పెంట వాడాలని,పచ్చి రొట్ట పంటలు సాగు చేయాలని, జీవామృతం, ఘన జీవామృతం వాడితే మంచి ఫలితం ఉంటుందన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జనసంద్రం తో భక్తి శ్రద్ధలతో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు







## కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన వివిధ రాష్ట్రాల భక్తులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

భక్తి శ్రద్ధలతో తన్మయత్వం తో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు భక్తులు బారులు తీరుతున్నారు. భక్తజనం పుణ్యస్నానాలతో త్రివేణి సంగమం కిటికిటలాడుతోంది. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తుతున్నారు. శుక్రవారం ఒక్క రోజే లక్షన్నర మంది భక్తులు కాళేశ్వరానికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పుష్కరాలు ముగింపు దశకు చేరుకోవడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది

### భక్తులతో కిట కిట లాడుతున్న సరస్వతి పుష్కరాలు

కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తుల పుణ్య స్నానాలతో త్రివేణీ సంగమం భక్త జన సంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పుష్కర ఘాట్‌లకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు కోటిన్నర మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని అధికారులు వెల్లడించారు. భక్తులు సరస్వతి నదిలో పుణ్య స్నానాలు చేసి పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు సైతం వచ్చి పుష్కర స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

### భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

దూర ప్రాంతాల నుంచి భక్తుల కోసం ప్రత్యేకంగా టెంట్ సిటీ ఏర్పాటు చేశారు. పుష్కర ఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ తాత్కాలిక వసతి గృహాలకు భక్తుల నుంచి మంచి డిమాండ్ ఉంది. 3 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 41 టెంట్‌లను ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. టెంట్ సిటికి మరో వైపు ఫుడ్ కోర్ట్‌ను ఏర్పాటు చేశారు. టెంట్‌ను యాత్ర డాట్ కాం ద్వారా బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. అంతే కాకుండా ఒంటరిగా వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా డార్మెటరీ సదుపాయం కల్పించారు. అధునాతన వసతులతో ఏర్పాటు చేసిన వసతి గృహాలపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రెండు రోజుల్లో పుష్కరాల ముగియనున్నాయి

సరస్వతి ఘాట్‌లో సాయంత్రం జరుగుతున్న కాశీ పండితుల సరస్వతీ నవరత్న మాల హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా హారతిని భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం చెందుతున్నారు. సోమవారంతో సరస్వతి పుష్కరాలు ముగియనున్నాయి. వారంతాలు కూడా కలసి రావడంతో భక్తుల తాకిడి పెరుగుతోంది. త్రివేణీ సంగమ పరిసరాలు ఈ మూడు రోజులు జనసంద్రంగా మారనున్నాయి. దీంతో ఘాట్ పరసరాల్లో అదనంగా వాహనపార్కింగ్ స్థలాలను అధికారులు సిద్ధం చేశారు. చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమీక్షించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిరంతరం పోలీసు గస్తీ పెంచారు. భక్తులెవరూ నది లోపలికి వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పెంచారు. భక్తుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు భద్రత ఏర్పాట్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు ఏ లోటూ రాకుండా ఉండాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. పుష్కరాల రెండు రోజుల్లో ముగియనుండడం తో భక్తులు రద్దీ పెరిగే అవకాశం ఉన్నదని ఏర్పాట్లు కూడ అదే రీతిలో చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.**





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ ఎఫ్ ని మంజూరు చేయించారు . కావున శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు బోదాస్ గట్టయ్య- 60,000/-, ప్రగతి నగర్ వాసులు పోసాని సీత కళ్యాణి - 60,000/132 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు నార్లకంటి కృష్ణ -60,000/-చింతల్ వాసులు దార శాంతి స్వరూప్-60,000/132 డివిజన్ జీడిమెట్ల వాసులు ఇందుర్తి రఘుపతి రావు -60,000/ కుత్బుల్లాపూర్ వాసులు కావడి భాగ్యలక్ష్మి 47,500/ 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/- సీఎం ఆర్ఎఫ్ మంజూరి పత్రాలను చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


## వరంగల్ జిల్లాలో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అవినీతి తిమింగలం

వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రభుత్వ అధికారిగా రెవెన్యూశాఖలో ఆ తహశీల్దార్ ను అవినీతి తిమింగలంతో పోల్చవచ్చు. ఆ తహశీల్దార్ ఎక్కడ విధులు నిర్వహించినా తనకు కావాల్సింది ఇస్తే ఎలాంటి అక్రమాలనైనా చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని ఓ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సదరు అధికారి గతంలో నగర పరిది మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం.గతం లో తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో సదరు తహశీల్దార్ చేసిన తప్పులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు(పదుల సంఖ్యలో) ఇప్పటికీ అదే కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.అంతేకాకుండా ఈ అధికారి ఓ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించిన కాలంలో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమాలకు పాల్పడిన సదరు తహశీల్దార్ ఓ భూమికి సంబంధించిన పాస్ బుక్ లు జారిచేయడం కోసం చనిపోయిన వ్యక్తులనే సాక్ష్యులుగా సంతకాలు కూడా పెట్టించడం గమనార్హం.

అవినీతి తిమిలంగా మారిన అధికారి

సదరు అధికారి ఎక్కడ విధులు నిర్వహించినా అందినకాడికి దండుకొని అక్రమాలకు పాల్పడే సదరు తహశీల్దార్ పై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి గతం లో మండలాల్లో ఈయన విధులు నిర్వహించిన కాలంలో జరిగిన పనుల (పాస్ బుక్ లు, తదితరములు..)పై క్షుణ్ణంగా తనిఖీ చేస్తే తహశీల్దార్ బండారం బయటపడే అవకాశం ఉందని సమాచారం.




# రాజీ మార్గమే ఎంతో మేలు శాంతి సామరస్య స్థాపనకై కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు





## వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మల గీతాంబ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా శాంతిపూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్లులో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్.బి. నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్ లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ మరియు పాపాయిపేట్ చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ గారి ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు ఆమె ప్రకటించారు. ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని అట్టివారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందని అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పీలు రహితమైన తీర్పులని ఆమె తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. సాయికుమార్ ఆయా కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శనివారంకొమురవెల్లి కేజీబీవీ స్కూల్ టీచర్స్ మీటింగులో మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించిన కొమురవెల్లి ఎస్ఐ.ఈ సందర్భంగా కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు వాట్సాప్ లో వచ్చే ఎలాంటి లింక్స్ ఓపెన్ చేయవద్దని తెలిపారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. బ్యాంకు మరియు మన వ్యక్తిగత సమాచారం తెలియని వ్యక్తులతో ఎప్పుడూ పంచుకోవద్దని తెలిపారు. అనుకోకుండా ఏదైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే గంటలోపు జాతీయ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు మరియు విద్యార్థుల ప్రవర్తన కూడా గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ మెంబర్లతో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. డ్రగ్స్ ఇతర గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం. వాటి బారిన పడకుండా కాపాడడం చాలా ముఖ్యమని తెలిపారు.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి ఫోక్సో నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి సూచించారు.భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి 2024 అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు.ఎవరైనా మహిళలను పిల్లలను వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, 112, 1098, షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలనిఅన్నారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్ మరియు మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఒరిగిన విప్లవ శిఖరం

## సంపాదకీయం...

దండకారణ్యంలో అత్యున్నత సాయిధ పోరాట శిఖరం ధ్వంసమయింది. అది తమ బలగాలు సాధించిన అసాధారణ విజయమని సాక్షాత్తు దేశ ప్రధాని, హెూం మంత్రి ప్రకటించారు. ధ్వంసం చేసిన ఆ శిఖరం పేరు నంబాళ్ల కేశవరావు. మారు పేర్లు ఎన్నెన్నో! మారు వేషాలు లేనివాడు. 70 ఏళ్ల జీవితంలో, 45 ఏళ్లు నమ్మిన సిద్ధాంతం కోసం అజ్ఞాతంలోనే బతికినవాడు. మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కావడంవల్ల, ఆ స్థాయి నాయకుడు గతంలో, ఇలా చనిపోలేదు గనుక, దేశాధినేత గర్వంగా చెప్పుకున్నారు. ఇది, ఒక విధంగా కేశవరావు జీవిత విలువను పెంచింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని పూర్తిగా తుడిచిపెట్టడమే ధ్యేయంగా, కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్' ప్రారంభించింది. ఎదురు కాల్పుల పేరుతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను చంపేస్తుంది. వారి వ్యూహం ప్రకారం కేశవరావును చంపడం ఘనవిజయమే! అగ్రనాయకుడని హతమార్చిన తర్వాత, పార్టీ ఇక బతకలేదన్న భావన కేంద్ర ప్రభుత్వానికి ఉంది.అరకు అడవుల నుంచి ప్రారంభమైన కేశవరావు సాయుధ పోరాట జీవితం అబూజ్ ఘడ్‌తో ముగిసింది. నిజానికి, కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోయే సాదాసీదా నాయకుడు కాదు. అతడికి మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుంది. అతడు యుద్ధ వ్యూహకర్త. మిలిటరీ ఎత్తుగడల్లో ఆరితేరినవాడు.సంచలనాలను సృష్టించిన దాడులకు రూపకర్త. అజ్ఞాతంగా ఎలా జీవించాలో, ఉద్యమ నాయకులకు పాఠాలుగా చెప్పినవాడు. పార్టీ రెగ్యులర్ దళాలకు సైతం ఎక్కువగా కనిపించేవాడు కాదు. అనేక రాష్ట్రాల అడవులను అధ్యయనం చేసినవాడు. దళాలకు కొత్తదారులను



చూపించినవాడు.

శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని జియ్యన్నపేటలో 1955లో జన్మించినా, ఇంటర్మీడియట్ వరకు ఈ జిల్లాలోనే చదువుకున్నా, 1968- 70 మధ్య జరిగిన శ్రీకాకుళం గిరిజన, రైతాంగ సాయుధ పోరాట ప్రభావానికి లోను కాలేదు. చదువు, కబడ్డీ, వాలీబాల్ తప్ప మరొక ధ్యాస లేనివాడు. తండ్రి టీచర్. కేశవరావు పుట్టిన తర్వాత కొన్నాళ్లకు తల్లి చనిపోయింది.తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. బిటెక్ చదవడానికి వరంగల్ వెళ్లిన తర్వాత, రాడికల్ విద్యార్థి సంఘం పరిచయమైంది. కొండపల్లి సీతారామయ్య, కెజి సత్యమూర్తిలతో సంబంధాలు ఏర్పడ్డాయి. అక్కడ ఎబివిపి విద్యార్థి సంఘంతో ఒక గొడవ జరిగి, ఒక విద్యార్థి మరణించినప్పుడు, ఆ కేసులో తొలి నిందితుడిగా, తొలిసారి అరెస్టు అయ్యారు. ఆ తరువాత ఆయన ఏనాడూ, పోలీసులకు దొరకలేదు. ఎంటెక్ చదువుతూ, మధ్యలోనే మానేసి, పీపుల్స్ వార్ ఏర్పాటైన రోజుల్లో, ఆ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. సహజమైన ఉద్వేగం, ఇంజనీరింగ్ విజ్ఞానం కలబోసి ఆయుధాల తయారీలో నిపుణుడయ్యాడు. తొలిసారిగా, అరకు అడవుల్లోకి పార్టీ నాయకత్వం అతన్ని పంపించింది. అవి, కొత్తగా సాయుధ దళాలు ఏర్పడుతున్న రోజులు. బొబ్బిలికి చెందిన గంటి రమేష్ ఒక దళానికి నేతృత్వం వహించేవాడు. అతడు కూడా ఇంజనీరింగ్ విద్యార్థి. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబీకుడు.ఆ రోజుల్లోనే, కేశవరావు సొంత ఊరు వచ్చి, తన వాటా ఆస్తి కోసం తండ్రిని అడిగాడు. అది ఇస్తే పేదలకు పంచి వెళ్లిపోతానని చెప్పాడు. పిల్లల చదువులకే ఆస్తి ఖర్చుయిపోయిందని, ఇవ్వడానికి ఏమీ లేదని తండ్రి చెప్పేసాడు. కేశవరావు తన ఇంటికి రావడం అదే చివరిసారి. పెళ్లి పట్ల ఆసక్తి లేకుండా, పార్టీ గెరిల్లా దాడుల వ్యూహాల పట్ల నిరంతరం ఆలోచించడం అతనికి ఒక వ్యసనం అయింది. శ్రీలంకలోని ఎల్‌టిటి ఇ నిపుణలతో, బస్తరులో ఒక శిక్షణా శిబిరానికి ఆయన్ని పార్టీ ఎంపిక చేసింది. పేలుడు పదార్థాల తయారీ నుంచి, వాటిని అమర్చి, పేల్చే ప్రక్రియను నేర్చుకొని, తన సొంత జ్ఞానంతో మరింత మెరుగుపరచుకొని, పార్టీలో మిలిటరీ కమాండరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి, కొన్నాళ్లకు దానికి అతడే నాయకత్వం వహించాడు. అనేక రాష్ట్రాల్లో, అనేక సంచలనమైన దాడులకు అతడే రూపశిల్పి. పార్టీ నాయకత్వం పట్ల అతనికి ఆసక్తి లేకపోయినా, ముప్పాళ్ళ లక్ష్మణరావు (గణపతి) రాజీనామా తరువాత, పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ బాధ్యతలకు ముందే, కొన్ని రాష్ట్రాల, దేశాల్లోని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు.వ్యూహాలను పంచుకున్నారు. సరికొత్త ఆయుధాలను పార్టీకి సమకూర్చారు. అతనికి అనేక రహస్య స్థావరాలతో పరిచయాలు ఉన్నాయి. తలుచుకుంటే, దేశం విడిచి వెళ్లగలడు. కానీ, కేడర్ నీరుగారిపోతుందని ఉండిపోయాడు. అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలు ప్రారంభమైనా, మరికొంత కాలం ఎక్కడో ఒక దగ్గర సురక్షితంగా బతకాలని ఆశ ఆయనకు లేదు. ఎన్ కౌంటర్‌లో అతన్ని హతమార్చినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా, ఒడిశాలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు అందిన సమాచారంతో ప్రత్యేక పోలీస్ బలగాలు అదుపులోకి తీసుకొని, అబూజ్ మడ్ అడవుల్లో కాల్చి చంపేశారని ఒక సమాచారం వెలుగులోకి వచ్చింది. మీడియాలో కనిపిస్తున్న ఆయన తలకణత వద్ద బుల్లెట్ గాయం కనిపించడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ఏమనుకున్నా అతడి మరణం సత్యం. ఒక యోధున్ని ఉత్తరాంధ్ర, ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా కోల్పోయింది.

## మద్యం సేవించి వాహనం నడిపిన 28 మందికి జైలు శిక్ష

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 28 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయని, ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత వారం రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 387 కేసులు నమోదు కాగా, ఇందులో 28 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 4లక్షల 7%శీ%వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 కేసులు నమోదు కాగా ఇందులో 14 మందికి జైలు శిక్ష పడగా, 2లక్ష 20వేల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ 122 కేసులో 11మంది కి జైలు శిక్ష, 1లక్ష 15వేల, ఏడువందల రూపాయల జరిమానా, హన్మకొండ పరిధిలో మొత్తం 121 కేసులు నమోదు కాగా ఇందులో ముగ్గరికి జైలు శిక్ష



పడగా, మిగితా కేసుల్లో మొత్తం 1లక్ష 34వేల తొమ్మిది వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి సహకరించండి

### ఎమ్మెల్యే నాయినికి వినతి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లాలో ఉన్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ గోకుల్ నగర్ అంబేద్కర్ భవన్ వెనకాల ఉన్న తుమ్మలకుంట చాకలి చెరువు స్థలంలో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి కి స్థానిక రజకులు వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే వినయ భాస్కర్, ఎమ్మెల్సీలు,బస్వరాజు సారయ్య,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి, సుధాకర్ రెడ్డి. ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజా కార్యక్రమం నిర్వహించగా ఎన్నికల కోడ్ వచ్చి నిర్మాణం ఆగిపోయింది. సంబంధిత భవన నిర్మాణం ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకార అందిస్తూ రజకుల గత 50 ఏళ్ల కింది నుండి ఏకైక జీవనాధారంగా ఉన్న తుమ్మలకుంట చెరువులో ప్రస్తుతం నీటి లభ్యత లేక వృత్తి పని అడుగంటి పోవడంతో యువతకు మహిళలకు సామాజికంగా జ్ఞానాన్ని పెంచుకునేందుకు సభలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యేగా తమ వంతు సహకారం అందించాలని కార్పొరేటర్ తో సహా స్థానిక రజకులు ఎమ్మెల్యే ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే నాయిని రజకుల చిరకాల వాంఛ అయిన చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం నిర్మాణం గతంలో ఎన్నికల కారణంగా ఆగిపోయిన విషయం తన దృష్టిలో ఉన్నదని స్థానికులతో కలిసి భవన నిర్మాణానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రజకుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని హామీ ఇచ్చారు రజక భవనం పూర్తిచేసే బాధ్యత తనదేనని రజకులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి రజక పరపతి సంఘం అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్ మాజీ కార్పొరేటర్ చాకలి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్ సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ స్థానికులు చాగంటి ప్రభాకర్,సుంకరి రాజు,లింగయ్య, కుమార్, కనకరాజు,గుడికందుల సుజాత, స్వరూప,ఉమ స్వప్న,వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ , ఎన్, ఎస్,ఎస్ అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో ఆదివారం జరిగే యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మ రేపు 25వ తేది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెక్షన్ 163 బీ, ఎన్ , ఎస్,ఎస్,యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీపరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## భిక్షాటన చేస్తున్న మహిళలకు కౌన్సెలింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శనివారం కాకతీయ యూనివర్సిటీ సమీప ట్రాఫిక్ కూడలి వద్ద చిన్న పిల్లలతో కలిసి భిక్షాటన చేస్తున్న మహిళలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచినట్లు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న తెలిపారు. హనుమకొండ జిల్లా గోపాల్పూర్ ప్రాంతానికి చెందిన నలుగురు మహిళలు, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహిళ మొత్తం ఐదుగురు కలిసి సంవత్సరంలోపు ఉన్న వాళ్ళ పిల్లలతో ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర భిక్షాటన చేస్తున్న క్రమంలో అదే దారిలో వెళ్తున్న యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ వెంకన్న, యూనిట్ పోలీస్ బృందం గమనించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి కౌన్సెలింగ్ నిర్వహించి, పిల్లలతో కలిసి భిక్షాటన చేయవద్దని పిల్లలను సాకలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు. కాగా ఇకనుండి ఇలాంటి భిక్షాటన చేయబోమని కష్టపడి పని చేసి పిల్లలను పోషించుకుంటామని సంబంధిత మహిళలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారు అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సూచించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సుధాకర్, రాజేంద్ర ప్రసాద్,హైమావతి, ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్, భాసర్, సోషల్ వర్కర్ జి సునిత,ఎం సుజాత దేవి, కె రజిత, కె ప్రభ, ఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్షిత బ్యూరో:

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు. .



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ నియామకం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టు ప్రకటన



**అక్షిత ప్రతినిధి :**

భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. %ఖూా% 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు. 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భ తరపున ఆడుతున్నప్పుడు అతను 863 పరుగులు చేశాడు. అందుకే ఇప్పుడు సెలెక్టర్లు అతనికి చాలా కాలం తర్వాత అవకాశం ఇచ్చారు. ఇంగ్లండ్లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ వంటి ఫాస్ట్ బౌలర్లు కూడా బుమ్రాకు మద్దతుగా ఉంటారు. స్పిన్ బౌలింగ్ బాధ్యత కుల్దీప్ యాదవ్, జడేజా భుజాలపై ఉంటుంది. భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ మొదటి టెస్ట్ మ్యాచ్ లీడ్స్‌లో జరగనుండటం గమనించదగ్గ విషయం. దీనితో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రం ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ లార్డ్స్‌లో నాల్గవ టెస్ట్ మాంచెస్టర్‌లో జరుగుతుంది. టెస్ట్ సిరీస్‌లోని చివరి 5వ మ్యాచ్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. కాగా 2020లో ఆస్ట్రేలియాపై గిల్ టెస్టు క్రికెట్?లో ఎంట్రీ ఇచ్చాడు. టెస్టుల్లోనూ గిల్ ఓపెనర్?గానే ప్రస్థానం ప్రారంభించాడు. వచ్చీ రావడంతోనే ఓపెనర్?గా బరిలోకి దిగిన గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లో వరుసగా 45, 35లి స్కోర్లు నమోదు చేశాడు. అలా ఓపెనింగ్ స్థానాన్ని పరిమితం చేసుకున్న గిల్, ఇంటాబయట అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 32 టెస్టులకుగానూ గిల్ 59 ఇన్నింగ్స్?ల్లో బ్యాటింగ్?కు దిగాడు. 35 యావరేజ్?తో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 128 టెస్టుల్లో గిల్?కు అత్యధిక స్కోర్?గా ఉంది. ఇందులో ఆసియాలో 1177 పరుగులు చేశాడు. ఇటీవల కాలంలో టీమ్ఇండియాకు అతి తక్కువ వయసులోనే కెప్టెన్?గా ఎంపికైన ప్లేయర్?గా గిల్ రికార్డ్? కొట్టాడు. ఇక ఇదివరకు వన్డే, టీ20 ఫార్మాట్?లలో టీమ్ఇండియాకు వైస్ కెప్టెన్?గా వ్యవహరించిన అనుభవం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమ్ఇండియా జట్టులో కెప్టెన్ రోహిత్?కు శుభ్?మనే డిప్యూటిగా వ్యవహరించాడు. అటు ఐపీఎల్?లోనూ గిల్ కెప్టెన్?గా తనదైన మార్క్ చూపిస్తున్నాడు. 2024లో తొలిసారి గుజరాత్ టైటాన్స్? పగ్గాలు అందుకున్న గిల్ ఆ సీజన్?లో కాస్త తడబడ్డాడు. అయినప్పటికీ ప్రస్తుత సీజన్?లో కెప్టెన్సీ, బ్యాటింగ్? రెండింట్లోనూ తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఈసారి గుజరాత్?ను ఇప్పటికే ప్లేఆఫ్స్?కు చేర్చాడు. అటు బ్యాట్?తోనూ అదరగొడుతున్న గిల్ 13 మ్యాచ్?ల్లో 636 పరుగులు చేశాడు. కాగా, రోహిత్ రిటైర్మెంట్? తర్వాత టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్ ఎవరా అని పెద్ద చర్చే జరిగింది. తొలి నుంచి ప్రచారం జరిగినట్లుగానే సెలక్టర్లు కూడా గిల్ పేరు ఖరారు చేశారు. దీంతో రోహిత్ వారసుడిగా గిల్ కొత్త అధ్యాయం మొదలు పెట్టనున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్?లో జట్టును నడిపించడం సవాలుతో కూడుకున్న పనే. అందులోనూ అత్యుత్తమ జట్టైన టీమ్ఇండియాకు కెప్టెన్సీ వహించడంతో గిల్?పై భారీగానే అంచనాలు ఉన్నాయి. కెప్టెన్?గా తొలి సిరీస్?తోనే గిల్?కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్? నెగ్గడం గిల్ ముందున్న అసలైన సవాల్.

## బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?

**అక్షిత ప్రతినిధి :**

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు.

# రూ.2.69 లక్షల కోట్లు.. కేంద్ర ప్రభుత్వానికి ఆర్బీఐ డివిడెండ్

### భారతీయ రిజర్వ్ బ్యాంక్ చరిత్రలోనే అత్యధికం

### మోదీ హయాంలో ఇప్పటికే ఖజానాకు చేరిన రూ.లక్షల కోట్లు

### 2014-15 నుంచి రూ.11.55 లక్షల కోట్ల డివిడెండ్

### గత పదేండ్లలో కేంద్రానికి ఆర్బీఐ ఇచ్చిన డివిడెండ్లు (రూ.కోట్లలో)

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి రికార్డు స్థాయిలో డివిడెండ్ అందుతున్నది. గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను శుక్రవారం ఏకంగా రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్‌ను సెంట్రల్ బ్యాంక్ ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ చరిత్రలోనే ఇది అత్యధికం కావడం గమనార్హం. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో జరిగిన కేంద్ర బోర్డు డైరెక్టర్ల 616వ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. నిజానికి అంతకుముందు ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించే రికార్డు స్థాయిలో ఆర్బీఐ నుంచి ఖజానాకు డివిడెండ్ చేరింది. మునుపెన్నడూ లేనివిధంగా ఆ ఏడాదికి రూ.2.11 లక్షల కోట్లు చెల్లించింది మరి. ఇప్పటిదాకా ఇదే ఆల్‌టైమ్ హై. కానీ ఇప్పుడు దానికంటే 27.40 శాతం అధికంగా మోదీ సర్కారుకు డివిడెండ్ వెళ్తుండటం విశేషం.

### ఈసీఎఫ్ ఆధారంగా..


ఏటా ఆర్బీఐ మిగులు నగదు నిల్వల నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఎంతోకొంత డివిడెండ్ రూపంలో వెళ్తుంది. ఈ డివిడెండ్ ఆర్బీఐ ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ (ఈసీఎఫ్)పై ఆధారపడి ఉంటుంది. ఆర్బీఐ మాజీ గవర్నర్ బిమల్ జలాన్ నాయకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా 2019 ఆగస్టులో ఈసీఎఫ్‌ను డివిడెండ్‌కు ప్రామాణికంగా ఆర్బీఐ తీసుకున్నది. ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్‌లో కంటింజెంట్ రిస్క్ బఫర్ (సీఆర్‌బీ) 5.5 శాతం నుంచి 6.5 శాతంగా ఉండాలని కమిటీ సూచించింది. అయితే ఈ నెల 15న జరిగిన సమావేశంలో ఈసీఎఫ్‌ను ఆర్బీఐ సమీక్షించింది. సీఆర్‌బీని 7.50 శాతానికి పెంచింది. ఈ క్రమంలోనే ఆర్బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు గత ఆర్థిక సంవత్సరానికిగాను రికార్డు స్థాయిలో రూ.2,68,590.07 కోట్ల డివిడెండ్‌ను కేంద్రానికి ముట్టజెప్పేందుకు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్బీఐ ఓ తాజా ప్రకటనలో స్పష్టం చేసింది.

### పటేల్‌తో గొడవే ఇది..

అప్పట్లో ఆర్బీఐ గవర్నర్‌గా రఘురామ్ రాజన్ మూడేండ్లకే పరిమితం కావడం, ఆ తర్వాత వచ్చిన ఊర్జిత్ పటేల్ మధ్యలోనే వెళ్లిపోవడం.. అంతా కూడా రిజర్వ్ బ్యాంక్‌పై పెరిగిన కేంద్రం పెత్తనం వల్లేనన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను ఖజానాకు తరలించాలన్న మోదీ సర్కారు ఎత్తుగడను పటేల్ అడ్డుకున్నారని, ఇది ఆర్బీఐ ఉనికికే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారని అంటారంతా. ఆర్బీఐ బలహీనపడితే దేశ బ్యాంకింగ్ వ్యవస్థకు, చివరకు యావత్తు ఆర్థిక వ్యవస్థకే ముప్పని ఆవేదన చెందారని కూడా చెప్తారు. అయినప్పటికీ ఏదీ ఆగకపోవడంతో తుదకు పటేల్ అర్ధాంతరంగా రాజీనామా చేసి వెళ్లిపోయారన్న అభిప్రాయాలున్నాయి. ఈ క్రమంలో ఏరికోరి శక్తికాంత దాస్‌ను ఆర్బీఐ అధిపతిగా చేసింది మోదీ సర్కారు. పెద్ద ఎత్తున డివిడెండ్లు ప్రకటిస్తూపోయిన ఆయన తన హయాంలో చివరి ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ఎప్పుడూ లేనంతగా రూ.2,11,000 కోట్ల డివిడెండ్ ప్రకటించేశారు. దాస్ తదుపరి వచ్చిన మల్హోత్రా సైతం ఆర్బీఐ గవర్నర్‌గా తన తొలి ఏడాదిలోనే అంతకుమించి డివిడెండ్ ఇచ్చి కొత్త రికార్డును నెలకొల్పారు.

### సర్కారుకు జోష్

పాకిస్థాన్‌తో ఘర్షణ వాతావరణం, అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో ఆర్బీఐ కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయి డివిడెండ్ ప్రకటించడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నదిప్పుడు. భారత రక్షణ వ్యవస్థ బలోపేతం కావాలన్న ఆకాంక్షలు ఓ వైపు, ట్రంప్ టారిఫ్‌లతో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించే దిశగా అడుగులు వేయాలన్న అభిప్రాయాలు మరోవైపు గట్టిగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆర్బీఐ భారీ డివిడెండ్ వెనుక మోదీ సర్కారు ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అన్న సందేహాలు కలుగుతుండటం గమనార్హం.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## కొత్త నోట్లు వస్తున్నాయ్.. ఈసారి ఆయన సంతకంతో..

**ముంబై:అక్షిత ప్రతినిధి :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. త్వరలోనే కొత్త రూ.20 డినామినేషన్ నోట్లు వస్తున్నాయని వెల్లడించింది. మహాత్మగాంధీ (కొత్త) సిరీస్ కింద వచ్చే ఈ నోట్లపై ప్రస్తుత ఆర్‌బిఐ( గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. కొత్త నోట్ల డిజైన్, ఫీచర్లు, ప్రస్తుతం మహాత్మగాంధీ (కొత్త) సిరీస్‌లో ఉన్న విధంగానే ఉంటాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఎల్లోరా గుహల చిహ్నం అలాగే ఉంటాయని పేర్కొంది. అయితే గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసిన గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా అన్ని చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త నోట్లను అందుబాటులోకి తేవడానికి ఓ కారణం ఉందని చెప్పింది. నాయకత్వం మార్పు వచ్చినప్పుడు ఈ ప్రక్రియ జరగడం సాధారణమే అని పేర్కొంది. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగంపై ఎలాంటి ప్రభావం చూపించదని స్పష్టం చేసింది.



# పాలిటెక్నిక్ ప్రవేశ పరిక్ష ఫలితాలలో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్ధినికి స్టేట్ 1 ర్యాంకు



G SREEJA
MPC - State 1st /
MBIPC - State 1st

B PRANAVI
MPC - State 9th /
MBIPC - State 32nd

S SAI SRUJANA
MPC - State 17th /
MBIPC - State 9th



Y PRAGNA REDDY
MPC - State 17th /
MBiPC - State 20th

N SUDEEPA REDDY
MBiPC - State 52

MD YASMEEN
MPC - State 34th /
MBiPC - State 46th
(NEW VISION SCHOOL)

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సిటి టాలెంట్ స్కూల్ విద్యార్ధిని జి.శ్రీజ రాష్ట్ర స్థాయిలో 1 వ ర్యాంకు సాధించిందని స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మురళి లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీజ ఎంపిసి మరియు ఎంబైపిసిలో 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించిందని తెలిపారు. బి. ప్రణవి రాష్ట్ర స్థాయిలో ఎంపిసిలో 9 వ ర్యాంకు, ఎంబైపిసి లో 32 వ ర్యాంకు సాధించిందన్నారు. సాయి సృజన ఎంపిసి లో 17వ ర్యాంకు, ఎంబైపిసిలో 9 వ ర్యాంకు సాధించిందని, ప్రజ్ఞారెడ్డి ఎంపిసి లో 19వ ర్యాంకు, ఎంబైపిసిలో 20 వ ర్యాంకు సాధించిందని అన్నారు. న్యూ విజన్ స్కూల్ విద్యార్ది యస్మిన్ ఎంపిసి లో 34 వ ర్యాంకు, ఎంబైపిసిలో 46 వ ర్యాంకు సాధించాడని తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు 100 లోపు తొమ్మిది ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యార్థులకుఅభినందనలు, విజయానికి సహకరించినఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుకృతా రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా పోరాటాలే



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వంద సంవత్సరాల నుండి సిపిఐ ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్నాడని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎండి.సయీద్ అన్నారు. శనివారం మండల మహాసభ కరపత్రలను మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ గత వంద సంవత్సరాల నుండి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నది. వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను సంవత్సరం పొడుగునా జరుపుకుంటూ 100 సంవత్సరాలలో చేసిన పోరాటాలను ప్రజలకు వివరించుకుంటూ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో ఘోరంగా విఫలమై.పేద ప్రజల సమస్యలను విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. వ్యతిరేక చట్టాల మీద రైతులను కార్మికులను సమీకరణ చేసి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేయాలని రైతు రుణమాఫీ పూర్తి అయ్యేస్థాయిలో అమలు చేయాలని కోరారు. అన్ని గ్రామాలలో మంచి నీటీ ఎద్దడిని నివారించాలని మిషన్ భగీరథ నీళ్లు మూడు రోజులు నిల్వ ఉంటే అందులో పురుగులు తయారవుతున్నాయనీ శుద్ధిచేసి ప్రజలకు అందించాలని కోరారు. భవిష్యత్తులో సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ పటిష్ఠ పరిచేందుకు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి దీరావత లింగ నాయక్, మండల సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట జిల్లా కో కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, గూగుల్ యాదగిరి, ఎస్కే షమీం, పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన కొమ్ము రవి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండల తాసిల్దార్ కార్యాలయానికి ఇటీవల బదిలీపై విచేసిన నూతన తాసిల్దారు దిలీప్ నాయక్ నీ శనివారం చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్ము రవి మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కొమురవి మాట్లాడుతూ మండల రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలు గానీ పిల్లలకు ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు గాని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి పనులు తొందరగా చేయాలని కోరనైనది, అదేవిధంగా రైతులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మార్వో ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి, మార్కెట్ డైరెక్టర్లు భానుచందర్ గౌడ్, బైతి శ్రీనివాస్ మరియు కొలుపుల రాజేష్, కాంగ్రెస్ మండలనాయకులు). కొలుపుల మల్లేష్, సింగపాక బాలయ్య, రంగు తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ ముందు మోకారిల్లుతున్న మోడీ

## సిద్ధాంతాన్ని చంపేయడం అమిత్ షా తరం కాదు

## క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు గిరిప్రసాద్

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**





క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరుగా దివంగత సిపిఐ నేత సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ నిలిచారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం పరితపించిన మహోన్నతుడని ఆయన కొనియాడారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రిక్కాబజార్ హైస్కూల్ గ్రౌండ్స్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ గిరిప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో సంక్లిష్ట పరిస్థితి నెలకొందని మావోయిస్టుల పేరుతో అమాయక గిరిజనుల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు.అమిత్ షా ప్రకటించినట్లుగా మావోయిస్టు నిర్మూలన 2026 మార్చి 31 కాదు కదా ఎన్నటికి అది సాధ్యం కాదని నారాయణ తేల్చి చెప్పారు. సిద్ధాంతాన్ని ఆచరిస్తున్న కొంత మందిని హత్య చేయడం సాధ్యమేమో కాని సిద్ధాంతాన్ని చంపేయడం అంత తేలిక కాదని అదే సమయంలో మావోయిస్టులు సైతం తమ పంథాను మార్చుకోవాలన్నారు. నాడు సాయుధ పోరాటంలో వేల మందిని హతమార్చారని గిరిప్రసాద్ ని సైతం హతమార్చాలని ప్రయత్నించినప్పుడు తుపాకి గుండుకు ఎదురొడ్డి నిలిచారని నారాయణ తెలిపారు. ఈ దేశంలో టెర్రరిస్టుల పట్ల మోడీ మెతక వైఖరిని అవలంభిస్తూ మావోయిస్టుల విషయంలో మాత్రం సరిహద్దు సైన్యాలను దింపి అంతమొందించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మేము శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఎందుకు చర్చలు జరపడం లేదన్నారు. ప్రశ్నించే వారిని చంపేస్తూ నియంత పాలన వైపు మోడీ అడుగులేస్తున్నారని ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. మేము యుద్ధం వద్దంటే దేశ ద్రోహులన్నారని మరి యుద్ధం ఆపిన మోడీ సర్కార్ ను ఏమనాలని నారాయణ ప్రశ్నించారు. ఈ దేశ రాజ్యాంగానికి మావోయిస్టుల నుంచి కానీ మరే ఇతరుల నుంచి కానీ ప్రమాదం లేదని ఆ ప్రమాదం బిజెపి వైపు నుంచి మాత్రమే పొంచి ఉందన్నారు. ఈ దేశంలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల పైన మోడీ
అమిత్ షా లే దాడి చేస్తున్నారని సుప్రీం కోర్టును ప్రశ్నించింది కూడా ఉప రాష్ట్రపతి బిజెపి వారేనని ఆయన తెలిపారు. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తూ దేశంలో లౌకిక ప్రజాతంత్ర శక్తుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ దేశంలో కులగణన 2029 నాటికి పూర్తి చేయాలని ఈ దేశ చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని నారాయణ డిమాండ్ చేశారు. ఒకపక్క పన్నుల భారం మోపుతూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మరో పక్క గుజరాత్కు చెందిన ఆర్థిక టెర్రరిస్టులు రూ. 16లక్షల కోట్లు ఎగవేస్తే ఈ మోడీ ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. 29 మంది ఆర్థిక టెర్రరిస్టుల్లో 28 మంది గుజరాత్ వారేనని అందులో ఏడుగురు మోడీ ఇంటి పేరు కలిగిన వారేనని నారాయణ తెలిపారు. ఆర్థిక ఉగ్రవాదులు టెర్రరిస్టుల కంటే ప్రమాదమని ఆయన తెలిపారు. నియంత పాలనకు ప్రయత్నాలుజరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రజా చైతన్యానికి కృషి జరగాలని వామపక్ష లౌకికశక్తుల ప్రత్యామ్నాయం మాత్రమే దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడగలదన్నారు. రాజకీయం వ్యాపారమైందని రాజకీయ పార్టీల్లో అంతర్గత విబేధాలను సృష్టించి లబ్ధిపొందేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్ష ఉద్యమం బలపడాలనినారాయణ పిలుపునిచ్చారు.. మావోయిస్టులు ఈ దేశ పౌరులు కారా శాంతి చర్చలకు సిద్ధమంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రశ్నించే వారిని బిజెపి ప్రభుత్వం హతమారుస్తుందని ఆయన ఆరోపించారు. గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభలో కూనంనేని మాట్లాడుతూ నాడు నైజం రక్కసి మూకలు ఐదువేల మందిని హతమార్చారని నాడు నిజాం ప్రభుత్వం ఏవిధంగా పట్టుకొచ్చికాల్చి చంపిందో ఇప్పుడు బిజెపి ప్రభుత్వం అదే పంథాను అనుసరిస్తుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తదితరులు ప్రసంగించారు.

# పక్కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ..కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ మే 24 అక్షిత ప్రతినిధి :**

జూన్ 2 నుండి మున్సిపాలిటీలో ప్రారంభం కానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు గాను వివిధ శాఖల అధికారులతో చర్చిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీయూసుఫ్ విలేఖరులకు శనివారం తెలిపారు. వంద రోజుల్లో వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా, తాగు నీటి సరఫరా, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించాలన్న లలక్ష్యంగా కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. సంపూర్ణంగా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రజలు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట డిఈఈ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరులున్నారు.

# పెట్రోల్ పోసి స్కూటీ కి నిప్పంటించిన దండుగులు

## - నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



గుర్తు తెలియని దండుగులు రాత్రి సమయంలో స్కూటీ పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఘటన నిన్న రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బాలగొని సాయిదీప్ అనే వ్యక్తి మండల కేంద్రంలోని శివాలయం వెనుక లో నివాసం ఉంటున్నారు. రోజు వారీగా వారి స్కూటీ ని బయట పెట్టి నిద్రించే క్రమంలో ఏదో కాలిన వాసన వస్తుందని లేచి చూడటంతో ఇంటి ముందు పెట్టిన స్కూటీ కి కాలుతున్నట్టు కనిపించడంతో మంటలు చల్లార్చి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, ఘటన ప్రదేశంలో వదిలేసిన పెట్రోల్ బాటిల్ ను స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించారు. ఈ విషయంపై ఈ ఘటన కి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి- సిపిఐ రాష్ట్ర నాయకులు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో శనివారం రోజున సిపిఐ మండల మహాసభ చింతలపాలెం గ్రామంలోని కళ్యాణ మండపంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమని పహిల్గావ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమాయక పౌరుల ఉసురుదిసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టు పెట్టడాన్ని సిపిఐ హరిస్తోందని, కానీ భారత్ అంతరింగ విషయాల్లో ట్రంప్ జోక్యం చేసుకోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని ఆయన తెలిపారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలో అర్హులైన నిరుపేదలకి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఆ పథకంలో రాజకీయ జోక్యం తగదని, ఎన్నికల నాడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఇచ్చిన హామీల అమలుకై సిపిఐ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు .జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ 8వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఆగస్టు 19 నుంచి 22 వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ లో పార్టీ రాష్ట్ర మహాసభలు అలాగే పంజాబ్ రాజధాని చండీగఢ్ లో మహాసభలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,



ఎస్ టి యు రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం ,చింతలపాలెం మండల సిపిఐ కార్యదర్శి రవి, మేళ్లచెరువు మండల కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి ,జలాలుద్దీన్ గంధం మంగయ్య బుక్య రామారావు ,తాళ్లూరు సత్యం, గోనె అంకయ్య ,బోరెడ్డి హైమావతి ,గొంగడి భద్ర రెడ్డి భీమిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్
ఆదివారం, 25 మే 2025


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






## జెనీలియాకి తృటిలో తప్పిన పెను ప్రమాదం.. కాస్త అయితే..

బొమ్మరిల్లు బ్యూటీ జెనీలియా తెలుగు ప్రేక్షకులకి చాలా సుపరిచితం. తెలుగు, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం జెనీలియా వయసు 37 సంవత్సరాలు కాగా, ఇప్పటికీ ఆమె యంగ్ లుక్‌లోనే కనిపిస్తుంటుంది.. ఆమె ఫిట్నెస్ పట్ల ఎంతో ఆసక్తిని కలిగి ఉంది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం.. కొవ్వు తక్కువగా ఉండి, పోషకాలతో నిండిన ఆహారం తీసుకుంటూ ఉంటుందట జెనీలియా. ఈ అమ్మడు బొమ్మరిల్లు చిత్రంలో తన నటనతో తెలుగు ప్రేక్షకుల మనసులు కొల్లగొట్టింది. ఇప్పుడు సినిమాలు పెద్దగా చేయడం లేదు కాని సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సందడి చేస్తూనే ఉంది. అయితే తాజాగా జెనీలియా పెద్ద ప్రమాదం నుండి తప్పించుకుంది. జెనీలియా..రితేష్ దేశ్‌ముఖ్‌ని ప్రేమ వివాహం చేసుకోగా, ఆ జంటకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జెనీలియా తన ఇద్దరు కొడుకులతో అప్పుడప్పుడు సరదాగా షికార్లకి వెళుతుంటుంది. అయితే తాజాగా జెనీలియా తన కుమారులతో బయటకి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లడానికి కారు ఎక్కుతుంది. ఆ సమయంలో డ్రైవర్ తొందరపాటుతో కాస్త ముందుకు పోనిచ్చాడు. లోపల ఉన్నవారు అరవడంతో కారుని ఆపేశారు. అయితే కారు వేగంగా వెళ్లి ఉంటే జెనీలియాకి పెను ప్రమాదమే జరిగి ఉండేది. కారు కింద పడి గాయలు అయ్యేవి అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆమెకి పలువురు జాగ్రత్తలు చెబుతున్నారు.



## 100వ సినిమా టైటిల్ అదేనా?



ప్రస్తుతం నాగార్జున రెండు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల 'కుబేర' కాగా, రెండోది రజనీకాంత్ 'కూలి'. ఈ రెండు సినిమాల్లోనూ ఆయన ప్రత్యేక పాత్రలే పోషిస్తుండటం విశేషం. దానికి కారణాలు లేకపోలేదు. ధనుష్ హీరోగా నటిస్తున్న 'కుబేర'లో ప్రత్యేక పాత్ర చేయడానికి కారణం శేఖర్ కమ్ముల. ఆయన టేకింగ్ అంటే నాగ్‌కి ప్రత్యేకమైన అభిమానం. అలాగే పాత్రలోని కొత్తదనం నచ్చడంతో 'కుబేర'ని నాగ్ ఓకే చేశారు. ఇందులో ఆయన మిలియనీర్‌గా కనిపించబోతున్నారు. ఓ బెగ్గర్‌కీ, ఓ కోటీశ్వరుడికీ మధ్య జరిగే పోరాటంగా ఈ సినిమా ఉండబోతున్నదని కోలీవుడ్ టాక్. జూన్ 20న 'కుబేర' విడుదల కానుంది. ఇక నాగ్ నటిస్తున్న 'కూలీ' సినిమా విషయానికొస్తే.. ఈ సినిమాను కేవలం రజనీకాంత్‌పై ఉన్న అభిమానంతో చేస్తున్నారు నాగ్. అయితే.. 'కూలీ'లో నాగ్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని తెలుస్తున్నది. ఆగస్ట్ 14న 'కూలీ'ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ రెండు సినిమాల తర్వాత నాగ్ తన 100వ చిత్రాన్ని పట్టాలెక్కిస్తారని సమాచారం. ఈ సినిమాకు పా.కార్తీక్ దర్శకత్వం వహిస్తారట. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమాకి 'కింగ్ 100' అనే టైటిల్‌ని కూడా ఖరారు చేశారని తెలుస్తున్నది. అక్కినేని అభిమానులకు ఇది నిజంగా గుడ్‌న్యూసే.



## క్రీడాకారుడి ప్రయాణం

యథార్థ సంఘటల ఆధారంగా తెరకెక్కుతున్న స్పోర్ట్స్ కోర్ట్ డ్రామా 'గుర్తింపు'. కేజేఆర్ కథానాయకుడు. తెన్‌పతియాన్ దర్శకుడు. స్వస్తిక్ విజన్స్ సమర్పణలో గంగా ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా రూపొందుతున్నది. 85శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా గురించి నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మూలి మాట్లాడుతూ 'పేదరికంలో ఉన్న ఓ వ్యక్తి.. తన కలల్ని నెరవేర్చుకునేందుకు క్రీడా రంగంలో ఎదిగిన తీరు, గుర్తింపు కోసం చేసిన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్ల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఎమోషనల్ డ్రామా 'గుర్తింపు'. నిర్మాతగా మేం అనువదించిన శివకార్తికేయన్ 'వరుణ్ డాక్టర్' మంచి విజయాన్ని సాధించింది. డైరెక్ట్‌గా నిర్మిస్తున్న ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందని నమ్మకంతో ఉన్నాం.' అని తెలిపారు.





## అంకుల్స్ కూడా సలహాలిస్తున్నారు!

కథానాయికగా మారి దాదాపు 20ఏండ్లు కావొస్తున్నా.. ఇప్పటికీ క్రేజీ హీరోయిన్ల జాబితాలోనే ఉన్నారు తమన్నా. ఆమె ఐటమ్ సాంగ్ చేస్తే.. ఆ పాట సినిమాకే హైప్ తెస్తున్నదని నిర్మాతలు నమ్ముతున్నారు. ఆమె వెబ్ సిరీస్ చేసినా దానికి ఎక్కడ లేని బజ్ క్రియేట్ అవుతున్నది. సినిమాల సంఖ్య తగ్గినా తమన్నా ఇమేజ్ ఇసుమంత కూడా తగ్గలేదనడానికి తార్కాణాలివే. దానికి తగ్గట్టే అభిమానులతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటారు తమన్నా. రీసెంట్‌గా నిర్వహించిన చిట్ చాట్‌లో ఆమె వెల్లడించిన విషయాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. 'సినిమా ఇండస్ట్రీలోకి స్త్రీలు రావడం అంటే ఇప్పటికీ అదో పెద్ద విషయం. అదో నేరంగా భావించేవాళ్ల లిస్ట్ కూడా చాలా పెద్దదే. అంతెందుకు.. నేను నటిని అవ్వాలనుకుంటున్న విషయం ఇంట్లో చెప్పాను.

## యువతరం ప్రేమకథ థాంక్యూ డియర్

యువ హీరో ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్ జంటగా నటించిన యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ 'థ్యాంక్యూ డియర్'. తోట శ్రీకాంత్‌కుమార్ దర్శకుడు. పప్పు బాలాజీరెడ్డి నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ లాంచింగ్ ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ ఈ ఫస్ట్‌లుక్‌ని లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. ఈ సినిమా తన కెరీర్‌కి చాలా కీలకమని, ప్రేక్షకులకు సినిమా తప్పక నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామని హీరో ధనుష్ రఘుముద్రి అన్నారు.హీరో ధనుష్‌కి సినిమా మంచి పేరు తెచ్చిపెడుతుందని నిర్మాత పప్పు బాలాజీరెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. యువతరం మెచ్చేలా సినిమా ఉంటుందని లైన్ ప్రొడ్యూసర్ పునీత్‌రెడ్డి తెలిపారు. రేఖా నిరోషా, వీరశంకర్, నాగ మహేశ్, రవిప్రకాష్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పి.ఎల్.కె.రెడ్డి, సంగీతం: సుభాష్ ఆనంద్.

# గురుకులాలు ఎత్తివేత తగదు

## ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్

**మిర్యాలగూడ, మే 24 అక్షిత ప్రతినిధి :**




రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. కార్పోరేట్ పాఠశాలలు? కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయన్నారు. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతారన్నారు. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# ఆరు గ్యారంటీలకై ఆన్ లైన్ చేసుకోవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



కొత్తగా మంజూరైన రేషన్ కార్డులకు ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకం 500 లకు గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు అమలు అవుతున్నదనీ ఆన్ లైన్ చేయించుకోవాలని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరిశర్మ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 15 మంది వరకు కొత్త రేషన్ కార్డుదారులు ఆయా పథకాల అమలుకు ఆన్ లైన్ చేసుకున్నారన్నారు. ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకం దరఖాస్తు యందు సబ్సిడీ 500 రూపాయలకు వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు కొరకు ఇంతకు పూర్వం 2024 యందు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డు లేని వారికి పథకాలు అమలు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేసినందున నూతనంగా జారీ చేసిన రేషన్ కార్డులకు ప్రజా పాలన పోర్టల్ కు అనుసంధానం చేసినందువలన పైన తెలిపిన పథకాలకు అప్లై చేసుకున్న వాళ్లకు సబ్సిడీ వర్తిస్తున్నదనీ కొత్తగా మంజూరైన రేషన్ కార్డుదారులకు పథకాలు అర్హులై ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని ఉన్నట్లయితే మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో నమోదు ఎడిట్ చేయించుకోవాలని కోరారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దంపతుల వివాహ దినోత్సవం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా, శనివారం కాంగ్రెస్ చేర్యాల మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేకులను కట్ చేసి స్వీట్ పంచుతూ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ కి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దంపతులకు శ్రీ కొమురవెల్లి మల్లికార్జుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో



సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, నామినేటెడ్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ వార్డు ఇంచార్జీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ స్ఫూర్తితో తెలంగాణ ప్రగతి

## ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు

## అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్

## నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్దిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా



ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు. ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఒరఉ కక్షా యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

## ఆర్ఆర్ఆర్ కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి

## ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి

నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు- చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు- చేయాలని ప్రధానిని కోరారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

కార్పొరేట్ సంస్థలకి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం...!!



వార్త 8లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 25 మే 2025 పేజీలు : 8

# గురువులకు వందనం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



వార్త 2లో



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత

వార్త 8లో



## ప్రభుత్వ పాఠశాలలో తన బాబుని చేర్చిన ఉపాధ్యాయిని.

వార్త 8లో

## ఆర్టీఐ కమిషనర్ పీవీకి డాక్టర్ మురళి శుభాకాంక్షలు



వార్త 2లో

# ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు

-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

-80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ

-9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం

-వైరాలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం

వార్త 2లో






## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

వార్త 8లో

# ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**-80 కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ**

**-9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం**

**-వైరాలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని ప్రతి నిమిషం విలువైనదని ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ వైరా చెరువు ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కేనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు సోలార్ మోటార్ డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ సింగరేణి సిఎండి బలరాం అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ కమిషనర్ పీవీకి డాక్టర్ మురళి శుభాకాంక్షలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు పివి శ్రీనివాస రావుకు తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఖమ్మం వచ్చిన పీవీ శ్రీనివాస రావును స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో తెలంగాణ హాస్పిటల్ పీఆర్ఓ దాసరి శ్రీనుతో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ విధి నిర్వహణలో పీవీ శ్రీనివాస రావు మంచి గుర్తింపు పొందాలని ఆకాక్షించారు. ఖమ్మానికి చెందిన శ్రీనివాస రావుకు ఈ పదవి దక్కడం సంతోషంగా వుందన్నారు. తన పదవి ద్వారా ఎంతో మందికి మేలు జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# గురువులకు వందనం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో ఉపాధ్యా యులకు నిర్వహించ బడ్డ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ముగింపులో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ



తల్లిదండ్రుల తర్వాత పూజింపబడే స్థానం ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ప్రతి ఉపాధ్యాయుడు గల విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి విద్యా హామీ ఇచ్చి విద్యార్థులను తీర్పించాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎక్కువ నమోదు చేయించిన ఉపాధ్యాయులను గుర్తించి కనివిని ఎరుగని రీతిలో ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానిస్తామని ఉపాధ్యాయులందరూ పోటీపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో దశలవారీగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన 8 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని కార్యక్రమంలో మిర్యాలగూడ దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల విద్యాధికారులు లావూరి బాలునాయక్, మాలోత్ బాలాజీనాయక్, ఆర్. వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ మక్బూల్ అహ్మద్, గులాం అహ్మద్, అంబటి శ్రీను, శ్రీనివాస్రెడ్డి, సైదిరెడ్డి, సాగరయ్య, రఘు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...!

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...!!

## ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలి...!!!

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం, పట్టణ కేంద్రంలోని పురపాలక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, సెక్షన్ ల వారీగా అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ... పురపాలక పరిధిలో లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్-2020లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసి, మాసాంతం లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే వార్డుల్లో చెత్త సేకరణ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రహదారులు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచాలన్నారు. తడి, పొడి చెత్త సేకరణను మరింత మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు క్రమం తప్పకుండా జరగాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అదే విధంగా పురపాలికకు సంబంధించిన రిజిస్టర్ లను, రికార్డులను, ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయా వార్డుల వారీగా నివాస గృహాల నుంచి వసూలు చేసిన పన్నుల వివరాలపై ఆరా తీశారు. వంద శాతం వసూళ్ల లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, ఆర్ఓ శ్రీనివాస స్వామి, టీపీఎస్ ప్రశాంతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగంతో ప్రజలు వాహన ప్రమాదాల బారిన పడకుండా స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటు....



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రదానరహదరిలో తులసివనం వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఇక్కడ స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుచేయాలన్న విషయాన్ని తులసివనం అపార్ట్మెంట్ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత జి.ఎచ్.ఎం.సి అధికారులతో చర్చించి స్పీడ్ బ్రేకర్ నిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఉషముళ్ళపూడి ప్రధానరహదరిలో తులసివనం వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఇక్కడ వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను అరికట్టే విధంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్తున్నామని తెలియచేసారు. కార్యక్రమంలో ఎం.ఆర్.కె రెడ్డి, శ్రావణ్ కుమార్, నాగ కృష్ణ, హరి కిషోర్, తులసివనం పాల్గొన్నారు.

# అల్కాపూర్ సమస్యలపై అతర్వా నూతన కమిటీ వినతిపత్రం



**రాజేంద్రనగర్,మే24(అక్షిత ప్రతినిధి)**

మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్షిప్ నూతన కమిటీని మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు, అల్కాపూర్ టౌన్షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో నూతన కమిటీతో మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ ని కలిసి కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ పనులు పూర్తయినందున స్పోర్ట్స్ పార్క్లోని మిగిలిన భాగాన్ని స్పోర్ట్స్ హబ్గా అభివృద్ధి చేయాలనిపెండింగ్ లో ఉన్న నూతన రోడ్ల నిర్మాణా పనులను వెంటనే పూర్తిచేయాలని పెరుగుతున్న జనాభా టౌన్షిప్ డిమాండ్లకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి నూతన డ్రైనేజీ పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో అతర్వ ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి, సంతోష్, నాగార్జున, ఎస్. వి. శర్మ, పి. శ్రీనివాస్ రెడ్డి, కిషన్, శివ, మహేంద్ర చారి, పవన్ పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను... ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై రేవంత్ రెడ్డి జై మహేష్ కుమార్ గౌడ్, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, గిద్దెల రమేష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, కోడువా టూర్ డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, పిన్నింటి బాబు రెడ్డి, పస్తం పోచయ్య, సిరిపాటి రామదాస్, చింతల కర్ణాకర్, దాచేపల్లి రాజయ్య, సందెల రాములు, కృష్ణవేణి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో... కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన... మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన దండు సిద్ధులు నలుగురు సంతానంలో పెద్దవాడైన దండు కిష్టయ్య(37) భార్య భర్తల మధ్య కుటుంబ కలహాల కారణంగా శనివారం రోజు ఉదయం తన వ్యవసాయ బావి వద్ద ఎవరు లేని సమయంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సై ఎస్.కె హమీద్ కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉజ్జిని అనిల్ రావు

చండూరు, అక్షిత న్యూస్:

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి దుర్గయ్య తండ్రి కురుపాటి పెద్ద కృష్ణయ్య శుక్రవారం రోజున మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న చండూరు మండల పార్టీ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు 50 కేజీల బియ్యం 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు గుండ్రపల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు కురుపాటి లింగస్వామి చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కురుపాటి నాగరాజు, కురుపాటి శంకర్, దామెర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను





## సమాచార హక్కు చట్టం కమీషనర్ పివి శ్రీనివాస్ –పివి శ్రీనివాస్ కి ఖమ్మంలో ఆత్మీయ మిత్రుల ఘన సన్మానం


**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు జీవితంలో ఆటుపోట్లు తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ ని సన్మానించారు.సన్మాన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జివి బిచ్చాల తిరుమలరావు ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. కానీ నాతో భౌతికంగా విడిపోయిన వ్యక్తులు ఈరోజు ఉండుంటే నాకంటే ఎక్కువ సంతోష పడేవారు. అందులో ముఖ్యులు నూకల నరేష్ రెడ్డి, మా అమ్మ అదేవిధంగా ఖమ్మం టిఆర్ఎస్ నాయకుడు బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. అభిమానం పొందుటంలో ఉన్న తృప్తి ఏ పదవితోకానీ డబ్బుతో కానీ వెలకట్టలేనిదన్నారు. కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. పీవీ శ్రీనివాస్ సహచరిణి సృజన మాట్లాడుతూ ఉద్యమం ద్వారా జీవితంలో పడ్డ కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరుతో పలకరించడంతో పాటు 'ఆ చల్లని సముద్ర గర్భం' పాట పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది. అదేవిధంగా పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి జర్నలిస్టులు వెన్నెబొయిన సాంబశివరావు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షకార్యదర్శులు వనం వెంకటేశ్వరావు ఏనుగు వెంకటేశ్వరావు కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్ ప్రకృతి వైద్యులు కెవై రామచందర్రావు ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్ కూరపాటి రంగరాజు కె దిలీప్ యర్రమల్ల శ్రీను నందగిరి శ్రీను సాగర్ ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్ వర్తక సంఘం జిల్లా నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు రైతుసంఘ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు జర్నలిస్టులు జానపద కళాకారులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష నిర్వహించిన మంత్రులు,కొండా సురేఖ,సీతక్క

**వరంగల్,అక్షిత బ్యూరో:**

అటవీ సమస్యల ,పర్యావరణం, అడవులు, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఫార్ –1 విభాగం పై పిఆర్,ఆర్డి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రితో కలిసి, పూర్వ వరంగల్ , ఆదిలాబాద్ జిల్లాల అన్ని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఆర్,బి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై మంత్రి శ్రీమతి కొండా సురేఖ నిర్వహించిన సమీక్షా , వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి పాల్గొన్నారు.ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పంచాయతీ, ఆర్ అండ్ బీ, మౌలిక వసతులకల్పన సంబంధిత పనులకు అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలసి ఉన్నత స్థాయి సమీక్షించారు.హాజరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ... ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. మాట్లాడుతూ అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, డీఎఫ్ఓలు సహకరించాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ... గిరిజనుల అభివృద్ధి రెండూ అనివార్యమేనని అన్నారు. నిబంధనలను పాటిస్తూ... అటవీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఫారెస్టు అధికారులు చూడాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత పనులు, అటవీ శాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం శనివారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్, సీసీఎఫ్, డీఎఫ్ఓ, అధికారులు పాల్గొన్నారు.




# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

## – డి ఆర్ డి ఎ ఏపిడి మధుసూదన్

**దుబ్బాక అక్షిత ప్రతినిధి.**

రాయపోల్ మండల కేంద్రంలోని పరిధిలో ఐకెపి కొనుగోలు కేంద్రంను డి ఆర్ డి ఏ పి డి మధుసూదన్ శనివారం సందర్శించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు . ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వహకులతో మాట్లాడుతూ ధాన్యం నింపిన బస్తాలను వెంటవెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులు పండించుట ధాన్యమును వర్షాలకు తగలకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిషన్, సిసి కిష్టయ్య వివోఏ సుభద్ర కమిటీ మెంబర్లు లక్ష్మి, బాల లక్ష్మి, లావణ్య రైతులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల శిల్పావ్యాలీ లో రూ. కోటి అరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (300 యం యం డి ఐ ఎ ఆర్ సి సి ఎన్ పి 3 క్లాస్ సేవర్ లైన్ ) డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరికపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు పునరావృతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, హెచ్ ఎం డబ్ల్యు డబ్ల్యు ఎస్ ఎస్ డి జి ఎం మేనేజర్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు ఎం రాజు యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సత్యనారాయణ, శిల్పా వ్యాలీ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్



సిధార్థ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వాతి రెడ్డి, సెక్రటరీ భవాని, జాయింట్ సెక్రటరీ శివ రెడ్డి, ట్రెజరర్ విజయ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పద్మావతి, రమాకాంత్, సూర్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, అంకమ్మ చౌదరి, శ్రీకర్ రెడ్డి, శివ, విష్ణువర్ధన్, చిరంజీవి, సెంట్రల్ పార్క్ ఫేస్- 2 జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి, కృష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, శశాంక్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కగారు వద్దు శాంతి చేర్చలే ముద్దు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**




తిరుమలగిరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టి పి ఎఫ్. ప్రజా సంఘాల అధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఖగారును వ్యతిరేకిస్తూ నినాదించినారు. ఈ సమావేశానికి జయ భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టి పి ఎఫ్ జిల్లా కన్వనర్ కోటయ్య,సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ప్రజల పైన ప్రభుత్వాలు యుద్ధం ప్రకటించటమే హేయమైన చర్య,ప్రశ్నించే వారిని చంపినంత మాత్రాన ప్రశ్న ఆగిపోదు స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ లాంటి వాళ్లను ఉరి తీసిన అంత మాత్రాన స్వాతంత్రం సిద్ధించకుండా ఆగిపోయిందా అలాగే రేపు ప్రజలు చైతన్యమైన నాడు మీ ప్రభుత్వాలు కొట్టుకపోక తప్పదు అని మాట్లాడారు.స్థానిక సిపిఎం పార్టీ నాయకులు లింగయ్య మాట్లాడుతూ ప్రజల పైన ప్రకటించిన యుద్ధాన్ని వెంటనే విరమించుకొని మావోయిస్టుల తోటి శాంతి చర్చలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వానికి అని మాట్లాడారు. అది జరగని నాడు ఆదివాసీలకు మద్దతుగా జి ఎం పి ఎస్ తరఫునుంచి ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధమవుతుందని ప్రకటించారు.స్థానిక టిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్ మాట్లాడుతూ కగారును ఆపివేయాలి మావోయిస్టులతోటి చర్చలు జరపవలసిన అవసరం ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎంతైనా ఉన్నదని మాట్లాడారు.ఇదే సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ కరేగుట్టలలో మా పోలీసు వ్యవస్థ అడుగుపెట్టదు అని చెప్పారు, ఈ ప్రభుత్వం ఎటువైపు తేల్చుకోవాల్సిన అవసరం కూడా ఉందంటూ మాట్లాడారు. ప్రవీణ్ విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ కగారు ను వ్యతిరేకిస్తూ ఆదివాసులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఉదయ్ మాట్లాడుతూ కగారు ను వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేయాల్సిన అవసరం ఉందంటూ చెప్పారు.

# ఆర్టీ ఏ కమీషనర్ పివి కి టియుడబ్ల్యుజె (ఐజెయు) అభినందనలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సినియర్ జర్నలిస్ట్ ఖమ్మం నగర వాసి పివి శ్రీనివాస్ రావు కు టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటి అభినందనలు తెలిపింది. కమీషనర్ గా నియమితులైన అనంతరం తొలిసారిగా జిల్లాకు చేరుకున్న ఆయణ్ణి శనివారం పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో స్దానిక ఐఎంఏ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు యూనియన్ జిల్లా కోశాధికారి జనతా శివ జనార్ధనాచారినగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం పసుపులేటి సత్యనారాయణ ఏలూరి వేణుగోపాల్ రావు కొత్తూరి రమేశ్,నారాయణ రావు మామిడాల మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ రాజ్యంగ పరమైన సమాచార హక్కు చట్టం కమీషనర్ గా జర్నలిస్టుగా అవకాశం దక్కడం జర్నలిస్టు సమాజానికి ఎంతో గర్వకారణమని గతంలో కూడా సినియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి బుద్దా మురళీ లు అవకాశం దక్కిందన్నారు.సమాచార శాఖ హక్కు చట్టంకు గత కొంత కాలంగా కమీషనర్లు లేక వేలాది ధరఖాస్తులు పేరుకుపోయాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్బంగా సూచించారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పిసిసి అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో పి. సి. సి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల దానయ్య, దుప్పెల్లి అబ్బాస్, రాపాక సోమేశ్, కన్నబోయిన మల్లయ్య, తిరుమని యాదగిరి, నాయిని కృష్ణ, బొడ్డు బాలకృష్ణ, రాము గౌడ్, చింతకాయల సుధాకర్, సోమని, బిక్షం, కందుకూరి కుమారస్వామి, బాకీ రమేష్, ఏనుగుల వెంకన్న, భాస్కర్ నాయక్, దో%శీ%తరబోయిన నాగరాజు గోపాల్దాస్ రాజు, సోమయ్య, సహదేవ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకన్న, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమారపు వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉడుగు రోహిత్, కందుకూరి సంతోష్, గద్దల అనుదీప్, దొంతరబోయిన గణేష్, బోడ వెంకటేష్, కందుకూరి వంశీ, కంబాల రాకేష్, కొమ్ము ప్రవీణ్, ఎర్ర నరేష్, రషీద్ ఖాన్, చందు గౌడ్, బోనగిరి యశ్వంత్, గోపాల్ దాస్ సోమేశ్, శెట్టి ద్రావిడ్, బన్నీ, అభి శశాంక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి కొడకండ్ల మండలం కడగుట్ట తండా వరకు మూడు కిలోమీటర్ల మేర చేపట్టినటువంటి రోడ్డు నిర్మాణ పనులు అకాలంగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నడంతో ఇటు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, అటు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా, రోడ్డు గుంతల మయంగా ఉన్నది. కావున వెంటనే సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రైతులు వేడుకుంటున్నారు. రైతులు తిపిరాల సోమయ్య, ధరావత్ అమీన్ , ధరావత్ ఉపేందర్, ధరావత్ రవి లు పాల్గొన్నారు.



# దసరా నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### లబ్ధిదారులు ఎవరికి లంచాలు ఇవ్వద్దు
### దసరా నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి
### టిఆర్ఎస్ హయంలో పేదలకు తీవ్ర అన్యాయం
### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
### 822 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు ప్రమీద గార్డెన్లో ఆదిభట్ల మున్సిపాలిటీ చెందిన 434 మందికి,తుర్కయంజాల మున్సిపాలిటీ చెందిన 388 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదోడి కల నెరవేరడంలో ముందంజ లో ఉంటుందని అన్నారు. పేదోడి కల నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని లబ్ధిదారులకు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీపై వంట గ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని వెనుకంజులో నిలిపిందని అన్నారు. నియోజకవర్గంలో 20వేల ఇండ్లు నిర్మిస్తామని ఆయన అన్నారు. అర్హత ఉండి ఇల్లు రాని వారికి రెండో విడతలో మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డి సి నాయక్, ఆర్డిఓ అనంతరెడ్డి, కమిషనర్ లు బాలకృష్ణ,అమరేందర్ రెడ్డి, ఏ సి పి కె పి వి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మహిపాల్, మాజీ ఎంపీపీ లక్ష్మీపతి గౌడ్, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్రమాదపు విద్యుత్ లైన్ పరిశీలించిన ట్రాన్స్ కో అధికారులు ...!

### ఇళ్ల పై నుండి షిఫ్టింగ్ చేస్తే 10 లక్షల ఖర్చు అవుతుంది...!
### జిల్లా విద్యుత్ అధికారి వేణుగోపాల్...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ఇళ్ల పై గల విద్యుత్ తీగల ప్రమాదంతో యువకుడు మృతి చెందిన విషయంపై ట్రాన్స్కో అధికారులు బచ్చన్నపేట గోపాల్ నగర్ ఇళ్లపై గల 11 కేవీ విద్యుత్తు లైన్ తీగలను జిల్లా ట్రాన్స్కో అధికారి వేణుగోపాల్, ఏ ఈ రాజకుమార్ విద్యుత్ సిబ్బంది తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో జిల్లా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ... బచ్చన్నపేట, గోపాల్ నగర్ లో గత 18 ఏళ్ల క్రితం 11 కేవీ విద్యుత్తు లైన్ వేయడం జరిగిందని, అప్పుడు విద్యుత్ పోళ్ల వద్ద ఇల్లు నిర్మించలేదని, పానాది ఉండేదని అన్నారు. అట్టి పానాదిని కొందరు వదులుకొని ఇల్లు నిర్మించగా మరికొందరు కబ్జా చేసి తీగల కిందనే ఇల్లు నిర్మించారని అన్నారు. విద్యుత్ తీగల కింద ఇల్లు నిర్మించడంపై స్థానిక గ్రామపంచాయతీ పరిమిషన్ ఇవ్వడమే పెద్ద తప్పు అన్నారు. ప్రమాదం అని తెలిసి కూడా



ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రమాదకరంగా మారిన విద్యుత్తు లైన్ లను షిఫ్ట్ చేయాలంటే 29 విద్యుత్ పోళు ,,లైన్ తీగలకు దాదాపు 10 లక్షల ఖర్చు అవుతుందన్నారు. దీనిపై ఇస్టిమేంట్ కాపీ ఇస్తామని ఎమ్మెల్యే లేదా ఎంపీ నిధులు సీడిఎఫ్ ఫండ్ నుండి చెల్లించినట్లయితే ప్రధానరహదారి గుండా విద్యుత్తు లైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కాలనీవాసులు ఎంత తొందరగా షిఫ్ట్ లైన్ కోసం డీడీ చెల్లించినట్లయితే అంత తొందరగా పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ జలంధర్ రెడ్డి, సిబ్బంది ప్రవీణ్ , బచ్చన్నపేట గోపాల్ నగర్ బాధిత కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

పాలకవీడు మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ, “ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు. తమ వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకుంటూ విద్యార్థులకు బోధనను సులభంగా అర్థమయ్యే రీతిలో అందించాలి. విద్యార్థులను సర్వతోముఖ అభివృద్ధితో తీర్చిదిద్దే బాధ్యత మన మీద ఉంది,” అని అన్నారు.
అదేవిధంగా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన బడిబాటను ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించి, విద్యార్థుల అడ్మిషన్లు పెంచి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. పాఠశాల విద్యను గ్రామ స్థాయిలోనే బలంగా నిలిపేందుకు ఉపాధ్యాయులు ముందుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను బలోపేతం చేయాలంటే ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచే కార్యక్రమాలు అత్యవసరం. ఉపాధ్యాయుల నైపుణ్యాల శిక్షణతోపాటు, సమగ్ర చర్యల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యం నెరవేరుతుంది. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ గుగులోతు బాబు, షేక్ యూసుఫ్, ధర్మరాజు, మొక్క.రమేష్, కిరణ్,వీరనాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యారంగానికి నూతన ఉత్సాహాన్ని అందించిందని పేర్కొన్నారు.

# బ్యాండ్ బాజా వాళ్ళను డబ్బుల కోసం వేధించిన ఎస్సైపై ఏసీబీ రైడ్






**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో మార్చ్ 17న అర్ధ రాత్రి భూదేవి హిల్స్ కాలనీలోని బ్యాండ్ బాజా మోగుస్తున్నారని స్థానికులు డయల్ 100కి ఫిర్యాదు చేశారు ఈ మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు నిబంధనలు ఉల్లంగించి అర్ధ రాత్రి వేల బ్యాండ్ బాజా మోగుస్తున్న ఘటనపై కేసు నమోదు చేసి సామాగ్రిని సీజ్ చేసారు సామాగ్రి విడుదలకు 15000/- డిమాండ్ చేసిన ఎస్సై శంకర్
సౌండ్ పొల్యూషన్ కేసు నమోదు చేసి వారి సామాగ్రిని సీజ్ చేసిన ఎస్సై శంకర్, తిరిగి ఇవ్వాలంటే రూ.15,000 లంచం డిమాండ్ చేశాడు , దీనితో విసుగు చెందిన బాధితుడి ఏసీబీ అధికారులకు ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుకు స్పందించిన ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్ 1 అధికారులు లంచం డిమాండ్ చేసిన కేసులో ఎస్సై శంకర్ తో పాటు అతనికి సహకరించి డబ్బులు తీసుకున్న జగద్గిరిగుట్ట నివాసి నాగేందర్ ను పట్టుకొని , ఇరువురిని నాంపల్లి కోర్టులో హాజరుపరిచారిన ఏసీబీ అధికారులు తెలిపారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన నేరేడుచర్ల పోలీస్ స్టేషన్

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు హుజూర్నగర్ సి ఐ చరమందరాజు , నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ నాయక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కెపాసిటి బిల్డింగ్ టీచర్ ప్రోగ్రాం సందర్భం గా షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, పోలీసు కళాభృందంతో టీచర్స్ కి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్ ఐ రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,లి %ూవీ% కార్డ్ వివరాలు, %ూూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలనులుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో టీచర్స్ కి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమం లో పి. సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల కాంప్లెక్ % మధు, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి,షఫీ, రవీందర్ రెడ్డి,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, నాగార్జున, చారి, క్రిష్ణ , గురులింగం,మరియు టీచర్స్ పాల్గొన్నారు.





# ఆపరేషన్ సింధూర్ లో భారత దేశ సైనిక దళాలు చూపిన తెగువకి మద్దతు గా తిరంగ ర్యాలీ...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ.. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యురిటి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో మియాపూర్ శివాలయం నుండి ప్రారంభమై మైత్రీనగర్ స్వామి వివేకానంద విగ్రహం వరుకు పెద్ద ఎత్తున ‘తిరంగా యాత్ర’ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యాత్ర ద్వారా దేశభక్తిని, సైనికుల పట్ల గౌరవాన్ని, ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సినీ నటులు ఆర్ కె నాయడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, రాష్ట్ర నాయకులు నరేష్, రవీందర్ రావు,ప్రభాకర్ యాదవ్, కేశవ్ రావు,నాగుల్ గౌడ్,బోయిని అనూష మహేష్ యాదవ్,రాధ కృష్ణ, ఎల్లేశ్,రామ రాజు, మనిభూషణ్,డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్,నాయకులు అనిల్ గౌడ్, మణిక్ రావు,నర్సింగ్ యాదవ్ , వీరు లు వివిధ సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు ,బిల్డర్లు,న్యాయవాదులు,వైద్యులు అనేక సంస్థలు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత

అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:-

పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడు రాజిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన రాజిరెడ్డి మోత్కూర్ లోని హరివిద్యాలయంలో 2000 -2001 పదవ తరగతి చదివారు. గత కొద్ది రోజుల క్రితం రాజిరెడ్డి మృతి చెందాడు అనే విషయం తెలుసుకొన్న తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి రాజిరెడ్డి దశదినకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులకు 37 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవి, మిత్రులు ఖమ్మంపాటి సోమన్న, ఎర్రవెల్లి కృష్ణ, అంజి కుమార్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో తన బాబుని చేర్పిన ఉపాధ్యాయిని.

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

ప్రాథమిక పాఠశాల 'ఎక్స్' రోడ్ వెలిశాల నందు ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి దొంగరి ప్రశాంతి గారు తన బాబుని ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి నందు చేర్పించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుల పట్ల సంపూర్ణ నమ్మకం ఉందని , అన్ని వసతులు ఉన్నాయని నాణ్యమైన విద్య అందిస్తారనే నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని ప్రశాంతి గారు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు హరీష్ ప్రశాంతి మండల విద్యాధికారి ఐ.శాంతయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి ఉపాధ్యాయ బృందం కవిత ,సత్యనారాయణ రెడ్డి , వెంకట్రామనర్సయ్య , సౌమ్యబాయి , గిరి మరియు వెంకటయ్య పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

రోటరీ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం ఎన్ ఎస్ పి రోడ్డు గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ కార్యాలయంలో ఖమ్మం రోటరీ క్లబ్ తన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.తొలుత కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి పదిమంది వికలాంగ లబ్ధిదారులకు కృతిమ కాళ్ళను పంపిణీ చేశారు సభ్యులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాల పై చర్చించి 49వ సంవత్సరం పూర్తి చేసుకొని ఖమ్మం రోటరీ క్లబ్ 50వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ రోటరీ క్లబ్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు తవిడి శెట్టి హనుమంతరావు మిట్టపల్లి శాంతా రామ్ వెంగళం జగన్నాథం ఎనిమలం రామ క్రిష్ణ పసుమర్తి రంగారావు మేకల బిక్ష మయ్య పాలడుగు నాగేశ్వర రావు బొడ్డు సుధాకర్ కోటేరు వెంకట రెడ్డి లను ప్రస్తుత కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ కార్యదర్శి హరి శ్రీనివాస్ అసిస్టెంట్ గవర్నర్ పలివేల భూషణ్ రావు డిప్యూటీ గవర్నర్ దొడ్డప్ప నేని సాంబశివరావు సభ్యులు సుధాకర్ డాక్టర్ అలీం పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ సంస్థలకి దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం...!!

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు...!!!



జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను ఆదాని అంబానీలకు అప్ప చెప్పడం కోసం నిరుపేదలైన ఆదివాసి గిరిజనులను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ... అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగమేనని... ఈ ఆపరేషన్ కగార్ అని వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని... సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు బచ్చన్నపేటలోని పాత సినిమా థియేటర్ రాధిక హాల్లో నిర్వహించారు. ఈ క్లాసులోకి ప్రారంభ సూచికగా... సిపిఎం జెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ తరగతులకు... మినలాపురం ఎల్లయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా... రాపర్తి రాజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ పేద ప్రజలపై మోదలైన పావురాలు వేస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని అన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వంగ సంస్థలను సంపద సృష్టికర్తలైన కార్మికులు కర్షకులను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తాకట్టుపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. మధ్యాహ్నం క్లాసును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి కులం మతం పార్టీ అవగాహన అనే క్లాసును బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండ కింది బాల నారాయణ, అన్న బోయిన రాజు, పర్వతం నర్సింలు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, భైరగోని బలరాములు, రామగళ్ళ అశోక్, ఎడబోయిన రవిందర్ రెడ్డి, గంధమల్ల మనీ, కర్రె రాములు, గంధమల్ల నరసింహ స్వామి, పొన్నాల రాజవ్వ, చొక్కామ్ సులోచన గంగరబోయిన బుచ్చమ్మ, హరిస్వర్ణ, పాకాల కవిత, స్వప్న, శిరీష, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 90.706 కిలోల గంజాయి దహనం



ఖమ్మం/అక్షిత బ్యూరో :

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం వన్ టౌన్ త్రీ టౌన్ ఖమ్మం రూరల్ ఖానాపురం హావేలి కూసుమంచి నేలకొండపల్లి తిరుమలాయపాలెం వైరా తల్లాడ సత్తుపల్లి వేంసూరు వివిం బంజర ఏన్కూర్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గీతాంజలి విద్యానికేతన్ 2004 %-% 05 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా 20 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసి పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20సంవత్సరాల అనంతరంపూర్వవిద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, భారతి, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, కిషన్, ఇందిరా, నిర్మల, విజయ, పూర్వ విద్యార్థులు ఫణీంద్ర, గణేష్, దయాకర్, కృష్ణ, శ్రీకాంత్, రావూఫ్, శ్రావణి, మాలవ్యా, విజిత పాల్గొన్నారు.

